# "రెడ్ రోజ్"

—మోటేపల్లి దక్షిణామూర్తి

రెడ్ రోజ్.

ఎఱ్ఱగులాబీలా అందంగా ఆకర్షణీయంగా వుండే సుబ్బులికి స్నేహితులిచ్చిన నామాంతరమే, రెడ్ రోజ్.

రెడ్ రోజ్‌తో నాకుగల నెలరోజుల పరిచయంలో, ఆమె సంతోషంగా నవ్వుతూగానీ, ఉత్సాహంగా కబుర్లు చెబుతూగానీ యేనాడూ కనిపించలేదు. నాకుగానీ, నా ఫ్రెండ్స్‌కి గానీ! ఎప్పుడైనా నవ్వితే నీరసంగానవ్వుతుంది. ఎప్పుడూ యేదో ఆలోచిస్తూ, వేడినిట్టూర్పులు విడుస్తూ, శూన్యంలోకి చూస్తూవుడటం, గమనించిన వాళ్ళకి ఆశ్చర్యంగా వుండేది.

ఆమె హృదయంలో యేదో బాధ, యేదో దుఃఖావేదన గూడుకట్టుకొనివున్నాయనిపించింది ఆమెలో నిబాధకు, ఆవేదనకు యెటువంటి ఘటనలుకారణాలై వుంటాయో వూహించి విఫలుణ్ణయ్యాను ఆమెనే అడిగితెలుసుకుందామని సంకల్పించుకున్నాను చివరకు.

సమయమూ, సందర్భమూ చూచుకొని అడిగేసాను ఒకరోజు. ఆమె నీరసంగా నవ్వింది!

"ఎందుకూ? కథ వ్రాయడానికా?"

నా ఆలోచన పసిగట్టేసింది! ఖంగారు దాచుకుంటూ, "అబ్బే అందుకోసం కాదులే" అని అబద్ధ చెప్పాను. నమ్మకం కుదర్చడానికి ప్రయత్నిస్తూ అన్నాను మళ్ళీ......

"నీ దీనవదనం చూచినప్పుడల్లా యేముందో నీ హృదయంలో తెల్సుకోవాలని ఆరాటపడుతుంది నా హృదయం. అడుగుదామనుకుంటూనే వెనుకాడేవాణ్ణి, ఈవేళ ధైర్యంచేసాను..."

శూన్యంలోంచిదృష్టి నాకేసిసారించి నీరసంగా నవ్వింది. రెడ్ రోజ్!

తనకథ లేదా— ఆ నీరసపు నవ్వు వెనుకనున్న బలీయమైన కారణాలు, దయనీయమైన సంఘటనలు, నాతో చెప్పడానికే అలానవ్విందని, మంచికథావస్తువు దొరకవచ్చని సంబరపడ్డాను. తీరా......

"సమయం వొచ్చినప్పుడు తప్పకుండా చెబుతాను. ఇప్పుడు మాత్రం... యేమీ చెప్పలేను..."

అనగానే నీరసవొచ్చేసిందినాకూ!

"పోన్లే వీలయినప్పుడే చెప్పొచ్చు" అంటూ నీరసంగా నవ్వేను నేనూ.

X X X

మా పక్కగదిలో వుండే పరంధామయ్యగారికోడలు హైమావతికి గులాబీపువ్వులంటే యెంతోయిష్టం, మగనికంటే! ఆమాట నాతో ఆవిడ చెప్పలేదు సుమాండీ, ఆమె అందమైన శిగ చెబుతోంది, ప్రతిరోజూ.

హైమావతి నాధుడు ఒకతోటమాలి స్వహస్తాలతో నారువేసి నీరుపోసి రకరకాలపూలు పూయిస్తాడు. తనశ్రీమతికి అత్యంత ప్రియపాత్రమైన గులాబీ ఒకటి ప్రతిరోజూ అపరాన్నవేళ యింటికివొస్తూ తీసుకొచ్చి ఆమెశిగలో అలంకరిస్తాడు.

ఆరోజు ఆదివారం.

నీరసంగానవ్వే రెడ్ రోజ్, ఫలానా టైములో ఆదివారంనాడు ఫలానాచోట కలుసుకోవాల్సిందిగా రెండు రోజుల క్రితమే విజ్ఞప్తిచేసింది. కథావొస్తువు మీద ఆశకొద్దీ వెళ్లామనే ఆదుర్దాతో డ్రెస్ వేసుకుని యింట్లోంచి బైట కొచ్చేను; అప్పుడే, హైమావతికి తాళి కట్టినవాడు ఎఱ్ఱగులాబీతో యింటికి వొచ్చేడు.

నేను ఊహించినవిధంగా కాకుండా కొంచెం ఆలశ్యంగా బయటకి వచ్చింది, నిగనిగలాడే ఎఱ్ఱగులాబీశిగతో, హైమావతి నేను అనుకున్నట్టే చేతిలోని వాడిపోయిన ఎఱ్ఱగులాబీని యింటిమీదకి విసరి, యింట్లోకి వెళ్లింది. కానీ ఊహించని విధంగా, యింటిమీదనించి దొర్లి మా వాకిట్లో నా కాళ్ళదగ్గఱ పడింది, వాడిపోయిన ఎఱ్ఱగులాబీ!

ఎఱ్ఱగులాబీ నాకేసి దీనంగా చూసింది!

నీరసంగా నవ్వేసుబ్బులు దీనవదనం కళ్ళల్లో కదలాడింది!

కరిగిపోతోన్న హృదయాన్ని చిక్కబట్టుకొని, యెవరూ నన్ను గమనించడంలేదని నిర్ధారణచేసికొని, గబాలున ఆ ఎఱ్ఱగులాబీ తీసుకొని వీధినపడ్డాను కృష్ణానది బ్యారేజీకి వెళ్ళాను, సుబ్బులు రాలేదు!

ఎఱ్ఱగులాబీని చూస్తూ, బ్యారేజ్ పిట్టగోడకు ఆనుకొనినిలబడ్డాను. నల్లని మేఘాలు సూర్యుడి కాంతిని మింగుతున్నయ్, ఆకాశంలో.

[తరువాయి 16వ పుట]

(9వ పుట నుండి)

మాకు కానీ. షికారుకు కానీ వెళ్దాము" అంది.

"వీల్లేదు" అని కోపంగా అందామనుకుని, మళ్ళీ చిరునవ్వుతో 'ఓ యస్! అలాగే!' అన్నాడు.

బావ చాలా మంచివాడు!" అనుకుంది సుజాత మనస్సులో, యిదంతా నటన అని తెలియక సాయంత్రం పెందరాడే యింటికి వచ్చాడు, ఆవేళ బజారుకు భార్యా, మరదలును వెంట పెట్టుకువెళ్ళి, చెరొక చీర కొన్నాడు. సరోజ రెండు జాకెట్ గుడ్డలు. టవల్స్, దిండు గలీబులు, కర్టెన్సు. పిల్లలకు గుడ్డలు అవి కొంటుంటే, ఆనంద రావుకు కోపం వచ్చినా, భార్యకు చెప్పినమాట వింటానని వాగ్దానం చేశాడు కనుక నోరు మూసుకు పూరుకున్నాడు. అప్పటికి సుజాతకు వినపడకుండా, భార్యతో "ఏమిటి! ఇప్పుడు యివన్నీ యెందుకు! దండుగ" అన్నాడు, "ఇవన్నీ అవసరం అయినవే! ఇప్పుడు డబ్బుకు యిబ్బంది లేదుకదా! అని కొన్నాను. కోపం వచ్చిందా!" అంది, లేదులే! అన్నాడు చిరునవ్వుతో.

సుజాత వున్న వారంరోజుల్లో. సరోజ యేమిచెప్పినా కాదనకుండా చెప్పినమాట వింటున్నాడు ఆనంద రావు. 'బావ చాలామంచివాడు! అక్కయ్య చెప్పినమాట వింటున్నాడు ఇలాంటి వాడిని పెళ్ళి చేసుకుంటే, తనస్వేచ్ఛ, స్వాతంత్ర్యానికి అంతరాయం కలుగదు అనే అభిప్రాయం కలిగింది సుజాతకు ఆ వారంరోజుల్లోనూ మూడు సినిమాలకు సకుటుంబ సమేతంగా ఆనందరావు వెళ్ళాడు. భార్యా, భర్తలు చాలా అన్యోన్యంగా వున్నారు (కనీసం ఆ వారంరోజులు నటించారు). సుజాత బయలుదేరే రోజున "ఏమే! చదువు పూర్తి కాగానే పెళ్ళి చేసుకుంటావా! నాన్న, అమ్మ నీపెళ్ళి గురించి దిగులు పడుతున్నారు అంది సరోజ చదువు కానీ. తరువాత ఆలోచిద్దాము. నాకు నచ్చినవాడు దొరకాలిగా! అంతా బావలాగావుంటారేమిటి? అంది. సరోజ, ఆనంద రావు తవ శ్రమ వృథా అయిందని బాధ పడ్డాడు.

---

(10వ పుట నుండి)

వాడిపోయిన రెడ్ రోజ్ తో, నీరసంగానవ్వే రెడ్ రోజ్ ని పోల్చుకుంటూ నవ్వుకున్నాను, నిశ్శబ్దంగా!

నీ దీనమైన చూపులకు నా సుకుమార హృదయం తల్లడిల్లుతోంది. ఎందుకలా విచారంగా వున్నావ్? నీ హృదయాన్ని కాల్చే ఆవ్యథయేమిటో చెప్పకో, నాతో, సానుభూతి చూపించి నీవ్యథ శాంతింపజేస్తాను. చెప్పు రెడ్ రోజ్! చెప్పు."

రెడ్ రోజ్ నీరసంగా నవ్వింది!

కుతూహలంగా చూశాను.

రెడ్ రోజ్ గతాన్ని తిరగవేస్తోంది-

పాపారావు పరమ కిరాతకుడు. పాపారావు లాంటి కాముకులు, ప్రేమికులకే కాదు; నిత్యంరామా! కృష్ణాఅనుకోంటూ జీవితాలు వెళ్ళబుచ్చే వైవభక్తులకు సైతం నాబోటి అబలలంటే అలుసు. వాళ్ళ ఆనందానికి, స్వార్థానికి మమ్మల్ని బలి తీసుకోడానికి యేమాత్రం వెనుకాడరు ఇప్పుడు నువ్వుమాత్రం... నా జీవిత చరిత్రకాదు, ఇప్పుడు నేను చెప్పబోయేది. మా జాతికి జీవిత చరిత్రలుండవు, మీ జాతిలా. నాలో మూర్తీభవించిన కళావిహీనత, ఆర్ద్రితల వెనకనున్న మూల కారణాన్ని ఒకటి రెండుసంఘటనల్ని వివరించ దలచుకున్నాను. ఆయాసంఘటనలకు నేను పొందిన బాధ, ఆవేదన నీకు విచిత్రంగానూ, అర్థరహితమైందిగానూ తోచవచ్చుగాక. ఔనుమరి, మాకూ హృదయాలుంటాయనీ, మాకూ అనుభూతు లుంటాయనీ తెలుసుకున్న వాళ్ళు యెందరున్నారు, మీలో!

మబ్బుల్ని చీల్చుకోని బయట కొచ్చేడు, మిట్టమధ్యాహ్న భానుడుతోటలో, నాగమల్లి చెట్టు నీడలో, మానవేంద్ర నాథరాయ్ నవ్యమానవపాటాన్ని గూర్చి చర్చించుకుంటున్నారు, నాగరాజు అతని మిత్రులు వాళ్ళకి, కొంచెం యెడంగా మల్లెపందిరికి దగ్గరగా నేను ఆ కబుర్లువింటూ,

తోటలో యేదో పని చేస్తుంటున్న పాపారావు నాకేసి చూస్తున్నాడు మద్యమద్య అతని యెరుపెక్కినకళ్ళు, వాడియైనచూపులు నా శరీరాన్ని జలదరింప చేశాయి.

నాకు బాగా తెలుసు, పాపారావ్ సంగతి, నా చిన్నతనంనించీ చూస్తున్నాను, అదేతోటలో పాపారావుని, నాబోటి అబలల జీవితాలతో చెలగాట మాడతాడు, నిర్దాక్షిణ్యంగా నలిపినేలపాలు చేస్తాడు. నేను అనుకోనిభయపడ్డట్లే కొదమసింహంలా అడుగులువేస్తూ వొచ్చేడు, నా దగ్గఱకు, గట్టిగా మూసేసుకున్నాను కళ్ళు, అతని

[19వ పుట నుండి]

(1?వ. పుట నుండి)

చూపుల బాణాలకు తాళలేక, వొణికిపోతున్న నామీదఅతనికఅకు హాస్తంపడింది, మరింత వొణికిపోయాను, భయంతో, అసహ్యంతో.

మత్తుగా చూస్తూ దగ్గరకు లాక్కున్నాడు! సహాయాన్ని ఆశించి బిగ్గరగా అరిచాను. మానవత్వం గూర్చి మాటాడుకుంటున్న నాగరాజుబృందానికి వినిపించిందో లేదో నా ఆర్తనాదం, కనీసం ఇటు కేసి చూడనైనా చూడలేదు!

నా చిన్నతనంలో, నాకళ్ళ ముందే, నా ఇద్దరు అక్కల బతుకుల్ని బలితీసుకున్న పరమకిరాతకుడు పాపారావు. ఇదే తోటలో పాపారావు చేస్తున్న పాపాలు అన్నీ కావు ఇవరలో నాగరాజు కూతురు శైలజ పాపారావుకి పక్కలోబల్లెమై అతడి అక్రమాలు అరికట్టేది ఇప్పుడా మె అత్తవారింట మొగుడితో కాపురం చేస్తోంది. నాదురదృష్టంకొద్దీ మానవత్వం... అంటూ మాటాడే నాగరాజు పాపారావు తోటలో చేసేయే అక్రమాన్నీ ప్రతిఘటించడు తను చెప్పినా వినిపించుకోడని కాబోలు.

పాపారావు నన్ను విడిచిపెట్టలేదు.

"ఛీ. దుర్మార్గుడా! పాపాత్ముడా! హంతకుడా! అంటూ నోటికొచ్చిన తిట్లన్నీ తిట్టాను పాపారావుని, మధ్య మధ్య నాగరాజు బృందం నించి రక్షణ అర్థిస్తోనే.

అ పెద్దమనుషుల హృదయాలను నా ఆర్తనాథం కదిలించలేదు. నాదూషణ, తిరస్కారాలు పాపారావు లెక్కచేయులేదు. అతన్నించి వొదలించుకుందామని యెంతగింజుకున్నా ప్రయోజనం లేకపోయింది. బలవంతంగా నన్ను, ఆతోటనించి బైటికి తీసుకెళ్ళాడు'

నాగరాజు తప్పించి మిగిలిన నలుగురూ, పాపారావు నన్ను తీసుకువెళ్ళడాన్ని చూస్తోనే వున్నారు, ఒక్కళ్ళూ పట్టించుకోలేదు!

★ ★ ★

పాఠక మహాశయులారా! ఇంతవరకూ రెడ్ రోజ్ చేప్పినదంతా పేలవంగానూ, నమ్మడానికి వీల్లేని విడ్డూరంగానూ తోచి, ఇటువంటి కథానిక రాసినందుకు నామీద ఆగ్రహించవద్దు,

రెడ్ రోజ్ చెప్పిందే, చెప్పేదీ, నూటింటికి నూరుపాళ్ళు వాస్తవం. అనాదిగా, అన్నిచోట్ల ఈ అక్రమాలు జరుగుతున్నయ్.

కన్నీళ్లు తుడుచుకొని, ఓపెద్ద నిట్టూర్పు విడచి మళ్ళీ చెప్పనారంభించింది, రెడ్ రోజ్—

అతని కబుకైన హస్తంనించి తప్పించుకోవాలనీ యెన్నో వపాలు ప్రయత్నించి విఫలమైనాను చారిలో

మత్తుగా, ఎట్టిగా, వాడిగా చూస్తానే వున్నాడు నాకేసి, పాపారావు, మా యిద్దర్నీ చూస్తూ తమకేమీ సంబంధం లేనట్టు వెళ్ళిపోతున్నారు, యువతీ యువకులు, పిల్లలూ! ఒక్కరూ నా బాధ, ఆవేదన అర్థంచేసుకున్న వాళ్ళు లేరు, ఆ దుర్మార్గుడినించి విడిపించేవారూ లేరు! విడిపించుకోవాలని నేచేసిన ప్రయత్నంలో అలసి, విసిగి, విరమించుకొని అతనికి బానిసనై పోయాను, కొంతసేపటికి "విధి విలాసం ఇలాఫుంది" అనుకోవడం ద్వారా, బాధనించే కొంత ఉపశమన లభించింది, నాహృదయానికి

అతను సరాసరి తన యింటికే తీసుకెళ్ళాడు, నన్ను. లోపల గదిలో ఓ యినుపకుర్చీని సాకు జత యిచ్చి పాపారావు వంటగదిలో కెళ్ళాడు, ఆ ఇరుకైన చీకటి గదిలో, నా దురదృష్టానికి చింతిస్తూ పరిస్థితులతో రాజీపడి బాధను మర్చిపోడానికి ప్రయత్నిస్తూ కూర్చున్నాను.

లోపలగదిలోంచి మాటలు వినబడుతున్నయ్, పాపారావ్ భార్యని కాబోలు బతిమాలుతున్నాడు, ఆమె సాదింపుమాటలు అస్పష్టంగా వినబడుతున్నయ్.

"ఊరకే వచ్చేయి తేవడానికి నొప్పా? నేనంటే నిర్లక్ష్యం. నా మీద ప్రేమలేదు".

"తెచ్చాగా యిప్పుడు..."

"తెచ్చి ఎన్నాళ్ళయింది? మళ్ళీ ఈరోజుకా?"

ఆ తరువాత వాళ్ళ మాటలు స్పష్టంగా వినిపించలేదు.

ఏమిటా తీసుకురావడం? అని ఆలోచిస్తూ వుండగా, రుసరుసలాడుతూ వొచ్చి, నాకెదురుగా మంచంమీద కూర్చుంది పాపారావు భార్య, ఆమె వెనుకే పాపారావూ వొచ్చి, ఆమె పక్కన కూర్చొని ఇదిగో, యింతకాలం నాతో కాపురం చేశావు ఇదా నువ్వు నన్ను అర్థం చేసుకుంది! నాప్రేమ సంగతి నీకు తెలవదా? నాగుండె చీల్చి

[తరువాయి 21వ పుట]

(19వ పుట నుండి)

చూడు, లోపల నీరూపమే! చెవొగ్గి విను, నీ నామమే ఉచ్ఛ్వాసిస్తోంది నిత్యమూ నాగుండె..." అంటూ మొదలు పెట్టాడు.

"ఈ కబుర్లకేం మెచ్చెలే" అంటూ, ఓసారి నాకేసి చూచి మొహం చిట్లించి, మూతి త్రిప్పింది

"ఇప్పుడు దాన్ని యెదుకు తీసుకొచ్చావు, నా ఆనందం కోసం కాదూ? నీ ప్రేమ కోసం కాదూ?"

దీనవదనంతో, చేతులు పట్టుకొని, ప్రేమభిక్ష కోసం ప్రాధేయపడుతోంటే కాసేపటి మెత్తబడి గిల అలకమాని, నిగ్గుగా నవ్వేసగా, "ఓ మైడియర్ హజ్బెండ్" థాంక్యూ! అన్నట్టు అతని హృదయంమీద వాలిపోయింది!

సంతోషంతో, విజయగర్వంతో భార్యని వొదిలేసి గబగబా నా దగ్గరకొచ్చేడు..........

అలా తుంతాకలిగిపోయాను నాకు జరిగే అత్యాచారాన్ని చూస్తూ పకపకా నవ్వుకున్న చీకటి వెళ్ళిపోయి, చూచి నవ్వమని బోలు వెలుగు సివ పించింది

తెల్లవారాకా నా సంగతి ఎవరూ పట్టించుకోలేదు, ఆ యింట్లో, మధ్యాహ్నమైంది పాపారావు పనిలోంచి వొస్తూ మరోదాన్ని తీసుకొచ్చేడు!

ఇలా మా బతుకుల్ని పాడుచేయడానికి పాపారావుకెలా మనస్కరిస్తుందో! కనీసం ఆమెకైనా హృదయం లేదూ, ఆడది! అసలు పాపారావు వమ్మల్ని లాతీసుకురావడానికి కారణం ఈమేగా! మా బతుకులు నాశనం చేసేది ఆమెదగ్గరే! ఇంకెక్కడి హృదయం?

అది నాకంటే బాగుంది నిజానికి లాడేయెఱ్ఱగానంతో, దాన్ని చూపెట్టి చిరునవ్వు చిందిస్తూ చేతులుచాపాడు పాపారావు. "మా పా!" అంటూ అతగాడి సాపరతిలాంటి చాతీమీద వాలిపోయింది అతనిభార్య.

"మొన్న ఒక్కరోజు తీసుకుంటానంటేను, బొకెతుగొడవ పెట్టేశావ్, ప్రేమలేదంటూ, నువ్వంటే నాకెంత ఇష్టమో తెలుసా? గులాబీపూలమీద నీకున్నంత ఈ గులాబీ మూతియెంత బాగుందో—" అంటూ భార్య శిగలోంచి నన్ను తీసేసి కొత్తగా తెచ్చిన దాన్ని పెట్టాడు.

అది దుఃఖవదనంతో చూచింది నా నకం నాలో వున్న దిగులు కాంచెనే "తగ్గింది' విచారించి ప్రయోజనం లేదు సోదరి! మనకంటే యెంతో వెనుక పుట్టిన యీ మానవజాతి శృంగారవినోదాలకు మన బతుకులు బలి అందమైన గులాబీపూలుగా పుట్టడమే మనఖర్మం" అన్నాను ఓదార్పుగా.

'మానవజాతి బానిసత్వం సించి మనకి విముక్తి లేదా?' అంది గాద్గద స్వరంతో.

'అసత్యమైన పరాశక్తికే బానిసై బతుకున్నాడు, విజ్ఞానంలో యెంతో యెదిగిపోయిన మానవుడు! ఇక సత్యమైన మానవునినించి, సృష్టినేలోబరుచుకోబోతున్న మానవుడినించి మనం స్వేచ్ఛను ఊహించడం పిచ్చి."

నన్ను పూర్తిగా చెప్పనివ్వకుండానే మా యిద్దర్నీ విడదీసింది పాపారావు భార్య హైమవతి, నన్ను ఇంటికప్పమీగకి విసిరేసి యింట్లోకి వెళ్ళిపోయింది, నేను దొర్లుకొంటూవొచ్చి మీ కాళ్ళ దగ్గరపడ్డాను.

వొంటమీద నీళ్ళు పడినట్టై ఉలిక్కిపడి, ఊహాలోకంనించి బయటపడి, వాస్తవ ప్రపంచంలోకి నేను వొచ్చేవాళికి చినుకులుపడుతున్నయ్, ఓమోస్తరుగాలితో.

నా చేతిలోని రెడ్ రోజ్— కథ చెప్పిన రెడ్ రోజ్— హైమావతి శిగలోంచి వొచ్చిన, వాడిపోయిన రెడ్ రోజ్, 'నా కథ రాస్తావా? నిజంగా రాస్తావా? రాస్తే మీమానవులు చదువుతారా? అని అడుగుతున్నట్లనిపించింది!

తనకథ చెప్తానని రమ్మన్న రెడ్ రోజ్ రాలేదు.

ఆలోటు— నా చేతిలోంచి జారి, నదిలోపడి, నీళ్ళల్లో కొట్టుకపోయిన—నాగరాజుగారి తోటలో పుటిన రెడ్ రోజ్ తీర్చింది!

ఏదో దిగులుతో మరేదో ఉత్సాహంతో ఇటికి పరుగు తీశాను, ఆ వర్షంలో!

★

## జ్యోతిష విజ్ఞాన పత్రిక

మూడు మాసములకు ఒక పత్రిక వెలువడను ఇందు జ్యోతిష విషయములు ముఖ్యమైనవి. సుప్రసిద్ధ జ్యోతిష పండితులచే విపులముగా అందరకు తెలియునట్లు జాతక విమర్శలతోను సాముద్రిక, ధర్మ విషయక వ్యాసములతోను ప్రకటింపబడును. సాధారణ సాలు చందా రు 3-00

సంపాదకుడు.

శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి

గుండువారివీధి రాజమండ్రి అని వ్రాసినచో బడయగలరు.